# తెలంగాణ జాగృతి లోకి కంటకం శ్రీనివాస్

**- కల్వకుంట్ల కవిత సమక్షంలో సభ్యత్వం**

**- ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానన్న కంకటం శ్రీనివాస్**



సికింద్రాబాద్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జాగృతి కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ సాంస్కృతిక, సామాజిక, యువజన అభివృద్ధికి కవిత నాయకత్వంలో పలు సేవా కార్యక్రమాలు, స్ఫూర్తిదాయక ఆలోచనలు ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో సికింద్రాబాద్ కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త,

వివరాలు 4లో..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

శనివారం 25 అక్టోబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



# మత్స్యకారులు ... ఆర్థికంగా ఎదగాలి

**- కోట్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవంలో మంత్రి వాకిటి శ్రీహరి**

ధారూర్/కోట్ పల్లి అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం పలు మార్పులు తీసుకువస్తుందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.శుక్రవారం నాడు కోట్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాండూరు శాసన సభ్యులు బి.మనోహర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా కోట్ పల్లి చెరువులో మూడు రకాలతో కూడిన 10 లక్షల పై చీలుకు చేప పిల్లలను వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... ముదిరాజు కుటుంబాలు కులవృత్తి ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను

7లో..

# తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**విద్యార్థులకు తుపాకుల పని విధానంపై అవగాహన కల్పించిన పోలీసులు**



మెదక్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనం గా నిర్వహించారు. ప్రజలలో పోలీసు వ్యవస్థపై అవగా హన పెంచడం, విద్యార్థుల్లో సేవాభావం కల్పిం చడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సంద`ర్భంగా నలంద కాలేజీ, గీత కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో పోలీసు శాఖ వినియోగించే ఆయుధాలు, రక్షణ పరికరాలు,

3లో..



# బీసీ రిజర్వేషన్ల సాధనకు సమర శంఖానాదం

**-“బీసీ ల మహాధర్నా సక్సెస్**

**- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు టి చిరంజీవులు**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ప్రముఖ బిసి ఉద్యమ నేతలు శుక్రవారంనాడు ప్రకటించారు . బీసీల42శాతం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు

6లో..

# యాదవుల సదర్ మన రాష్ట్రానికే ఖదర్

**- కూన శ్రీశైలం గౌడ్**



4లో..

## తెలంగాణ జాగృతి షాద్నగర్ ఇన్చార్జిగా చీమల రమేష్



**కేశంపేట అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)**తెలంగాణ జాగృతి షాద్నగర్ నియోజకవర్గం ఇన్చార్జిగా కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన సీమల రమేష్ కురుమ నియమితులయ్యారు తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు అందజేసిన ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకం ఉంచి ఇన్చార్జిగా ఎన్నుకున్నందుకు ఎల్లవేళలా తన సహాయ శక్తుల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు అదేవిధంగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు

## మద్యానికి బానిసైన వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య



**శామీర్ పేట్, అక్టోబర్ 24,(ప్రజాజ్యోతి)**మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... తుర్కపల్లి గ్రామానికి చెందిన నార్ల మల్లేష్( 38)కు ఉద్దేమర్రి గ్రామానికి చెందిన లావణ్య (చంద్రకల) 2008 వ సంవత్సరంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం మద్యానికి బానిసైన మల్లేష్ ఏ పని చేయకపోవడంతో ఈనెల అక్టోబర్ 23వ తేదీన అతని భార్య లావణ్య ఏ పని చేయకుంటే పిల్లల్ని ఏ విధంగా పోషిస్తావని భర్త ను నిలదీసింది. దీంతో మల్లేష్ ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. మల్లేష్ గురించి వెతుకుతున్న కుటుంబ సభ్యులకు సుమారు అర్ధరాత్రి తుర్కపల్లిలోని మేకల కుంట సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు గుర్తించారు.పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

## వ్యక్తి అదృశ్యం



**కేశంపేట అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల పరిధిలోని తూర్పు గడ్డ తండా కు చెందిన తర్య 50 తన భార్యతో గొడవపడి 21 తారీకు ఉదయం 10:30 గంటల ప్రాంతంలో ఇంటి నుండి వెళ్లిపోయినట్టు తెలిపారు తర్య కుమారుడు తుకారం నాలుగు రోజుల నుండి వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో కేశంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్, అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)**:గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పండుగ పురస్కరించుకుని లింగంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ నందు నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్ని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర గౌడ్.వెంకట్ రెడ్డి,అయాజ్ ఖాన్, జావేద్, దస్తగిరి, జంగీర్,అలీ,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు..


# అడ్డ కూలీలకు అండగా ఇంద్రమ్మ కాంటీన్ సీఎం రేవంత్ రెడ్డికి అబ్బిన అభినందనలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)**గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూలీల అడ్డలు చిందరమైనయి ధమ సోమ్ అయినాయి అడ్డ కూలీల కడుపు నింపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివందనాలు గూడ ఐలయ్య గౌడ్ డాక్టర్ బుధాల అమర్ బాబు షాపూర్ నగర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డ కూలీల కు ఏర్పాటుచేసిన ఇందిరమ్మ క్యాంటీన్ ను ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబిసి జాతీయఅధ్యక్షులు గూడఐలయ్య గౌడ్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు సందర్శించి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు వైండింగ్ల పేరుతో దినుసరి అడ్డ కూలీల భవన నిర్మాణ కార్మికుల అడ్డను తొలగించారని వేలాది మంది వలస కార్మికులు అడ్డ కూలీలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ పస్తులతో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని ప్రజల మనిషి నిరుపేదల ఆశాజ్యోతి తెలంగాణ ముఖ్యమంత్రి ప్రతి పేదవాడికి బుక్కెడు అన్నం కడుపునిండా దొరకాలని సంకల్పంతో ఇందిరమ్మక్యాంటీన్ ఏర్పాటు చేశారని అన్నారు అడ్డ కూలీలకు విశ్రాంతి షెడ్లు ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాము లు నాయక్ నాయకత్వంలో కార్మిక సంఘం తెలంగాణ భవనిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఐలయ్య గౌడ్ కార్మిక శాఖ కమిషనర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి విన్నవించారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్దాం అని అన్నారు ప్రజా ప్రభుత్వంలో పేదలకు అండగా నిలబడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేస్తూ నగరంలోని వలస కూలీల అడ్డాలకు ఇందిరమ్మ కాంటీన్లతో పాటు విశ్రాంతి షెడ్యూల్ ఏర్పాటు చేయాలని కోరారు షాపూర్ నగర్ లో ఇందిరమ్మ కాంటీన్ ద్వారా అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి జాతీయ కార్యదర్శి దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు ఐ ఎన్ టి యు సి ఏం జనార్ధన్ దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ ప్రధాన కార్యదర్శి హనుమకొండ ప్రేమ్ కుమార్ కార్మిక నాయకుడు సిద్దయ్య కార్మికులు రాములు భాష తదితరులు పాల్గొన్నారు

## టీ స్టాల్ మాస్టర్ కి రావాల్సిన వేతనం ఇప్పించిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)**శేర్లింగంపల్లి నియోజకవర్గం మణికొండ ఏరియా అల్కాపురి కాలనీలో"టీ స్టాల్" లో దినేష్ షేక్స్ హబ్ టీ స్టాల్ మాస్టర్ దినేష్ ఒక సంవత్సరం నుంచి ఓనర్ నాయుడు దగ్గర టీ స్టాల్ లో పనిచేసేవారు, టీ స్టాల్ ఓనర్ నాయుడు రెండు నెలల వేతనం ఇవ్వాల్సి ఉండగా అతనికి ఇవ్వకుండా కారణం ఎలాంటి చెప్పకుండా టీ స్టాల్ నుంచి తీసివేయడం జరిగింది... ఓనర్ నాయుడుని ఎన్నిసార్లు రావాల్సిన వేతనం అడిగినా అతని పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అతనిని వేతనం ఇవ్వకుండా పంపించేవారు, కార్మికులకు ఎవరైతే మనకు న్యాయం చేస్తారు అని తెలుసుకొని తెలిసిన మిత్రుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారని తెలుసుకొన్ని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని వెంటనే అతని కార్యాలయం వద్దకు వెళ్లి అతనికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు, వెంటనే స్పందించిన రవి హుటాహుటిన టీ స్టాల్ ఓనర్ నాయుడు దగ్గరికి వెళ్లి దినేష్ కి రావలసిన ఫిబ్రవరి, మార్చ్ రెండు నెలల వేతనం మొత్తం 30 వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి వెంటనే టీ స్టాల్ మాస్టర్ దిన

## యాదవుల సదర్ మన రాష్ట్రానికే ఖదర్ కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 127 రంగారెడ్డి నగర్ డివిజన్ కురుమ యాదవ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సదర్ సమ్మేళనంలో పాల్గొని దున్నరాజుల ప్రదర్శనను విక్షించారు..అనంతరం సదర్ సమ్మేళన ఉత్సవ కమిటీ సభ్యులు వారి ఆచార సంప్రదాయాలతో మాజీ ఎమ్మెల్యే సన్మానించడం జరిగింది..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం కులవృత్తులా కూటిరా పరిశ్రమా అని కొనియాడారు..యాదవ సోదరులు దున్నరాజులను పూజించి పాడి పశు సంపదను సంరక్షించుకొని ప్రతి సంవత్సరం సదర్ సమ్మేళనం జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు..నా బాల్యం, నా జీవన విధంగా అన్ని కులాలతో ముడిపడిఉందని సదర్ సమ్మేళనంలో గుర్తుచేసారుఈ కార్యక్రమంలో లింగం యాదవ్, బాలరాజ్, మోటే శ్రీనివాస్ యాదవ్, నవీన్ కురుమ, శ్రీకాంత్ యాదవ్, సాయి, అశోక్, కిరణ్ యాదవ్, అంజప్ప, రవి, తిరుమలయ్య మరియు కాలనీవాసులు యాదవ్ సంఘ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ కృష్ణ



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)** వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ బాచుపల్లిలోని ఏపీఆర్ విల్లాస్ లో ఎర్గులపాటి సతీష్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.కాజిపల్లి నివాసులు మంగలి రాజు నూ తన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.మల్లంపేట్ లోని యస్ఎంఎస ార్ గార్డెన్స్ లో లక్ష్మిపతిగూడెం నివాసులు దుంపల్లి వెంకటేష్ ముదిరాజ్ కువ ారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు .గౌడవెల్లిలోని ఓం గార్డెన్స్ లో మల్లంపేట్ నివాసులు దాడే శ్రీనివాస్ ముదిరాజ్ కుమా రుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వది చారు. శామీర్పేట్ లోని సప్తా కన్వెన్షన్ లో గండిమైసమ్మ నివాసులు క్రీశ ఆంపల్లి మల్లారెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను

# సదర్ కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):**అమీన్ పూర్ లో సదర్ కార్యక్రమంలో కార్పొరేటర్స్ రాగం నాగేందర్ యాదవ్,మెట్టు కుమార్ యాదవ్, బేరి రామచంద్ర యాదవ్.పటాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ లో సదర్ కార్యక్రమం జరిగింది.ఈ సమ్మేళనంలో కార్పొరేటర్స్ రాగం నాగేందర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్,బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, కుమార్ యాదవ్,ఐలాపూర్ మాణిక్ యాదవ్ సుధాకర్ యాదవ్ ,రమేష్ యాదవ్, బండారు పాండు రంగారావు యాదవ్,తోకల రాజు యాదవ్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.యాదవులు సంఘటితంగా ఉండి విద్య, రాజకీయ రంగాలలో అభ్యున్నతి సాదించాలి అని,ముక్యంగా యువకులు చొరవ తో ఉండి సంస్కృతీ సంప్రదాయాలతో పాటు అభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేయాలని పరస్పర సహకారం తో పనిచేసి జాతి అభివృద్ధికి తోడ్పాడవాలెనని ఆకాంక్షించారు.అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలూ చేరుకోవాలనని ఆ శ్రీ కృష్ణ భగవానుడు బోదించిన గీతోపదేశం స్ఫూర్తిగా ఆదర్శంగా ఉండవలేనని కోరారు.ఈ కార్యక్రమం నిర్వహించిన యాదవ యూత్ మెండే కుటుంబ సభ్యులు ఆంజనేయులు, సుజాత అధిక సంఖ్యలో పాల్గొన్న ఇతర మహిళలను అభినందించారు.

# రక్తదానం చేయండి ప్రాణాలు రక్షించండి

### - పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

**సికింద్రాబాద్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 27 తేది న తమ బాధ్యతను చాటుకుంటూ చిలకలగూడ డివిజన్, ఓయూ సిటీ డివిజన్ పోలీసులు సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి తెలిపారు . ఈ రక్తదాన శిబిరం అక్టోబర్ 27వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది అన్నారు. ఈ రక్త దాన శిభిరం ని నాన్-టిచింగ్ హెూమ్ ఫంక్షన్ హాల్, బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పక్కన, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆదిక్‌మెట్ ఫ్లైఓవర్ సమీపంలో నిర్వహించనున్నారు. ఈ రక్త దాన శిబిరంలో పోలీసు సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, సేవా సంస్థల ప్రతినిధుల భాగ్య స్వామితో నిర్వహిస్తున్నాము అని వెల్లడించిన ఏపీసీ. మానవ త్వంతో రక్తదానం చేయండి ు ప్రాణాన్ని రక్షించండి" అనే నినాదంతో, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పోలీస్ లు అధికారులు పిలుపునిచ్చారు.ఈ రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏసీపీ లు కే. శశాంక్ రెడ్డి






చిలకలగూడ డివిజన్, జి. జగన్ ఓయూ సిటీ డివిజన్ ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌ఓలు బి. అనుదీప్ చిలకలగూడ, కె. రఘు బాబు లాలాగూడ, ఏ. మాధుసూదన్ రెడ్డి వారా సిగూడ, ఎం. అప్పల నాయుడు ఓయూ సిటీ, కె. మారుతి ప్రసాద్ నల్లకుంట సమన్వయంతో నిర్వహిస్తున్నావ ు అన్నారు. ప్రతి పోలీసు అధికారి ప్రజలు ఈ మెగా రక్తదాన శిబిరం కార్యక్రమం లో భాగస్వాముయి రక్తదానం చెసి, ప్రాణాయ పద్ధతిలో ఉన్న ప్రాణాలను కాపాడాలని కోరారు.

# స్థానిక ఎన్నికల బరిలో నిల్చోవడానికి సిద్ధంగా ఉన్నాను

### తనను నందివనపర్తి ప్రజలు ఆశీర్వదించాలి ప్రజలను కోరిన గోరటి వెంకటేశం

### ఉద్యోగ బాధ్యతగా గ్రామ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తా

### గ్రామాభివృద్ధిలో భాగస్వామినవుతా అవకాశం ఇవ్వండి

### ఉద్యోగ అవకాశాలను పెంపొందించడంలో కృషి చేస్తా

### శక్తివంచన లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**యాచారం, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ఉద్యోగ బాధ్యతగా గ్రామ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని నంది వనపర్తికి చెందిన గోరటి వెంకటేష్ అన్నారు. శుక్రవారం వెంకటేశం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధిలో భాగస్వామిని అయ్యేందుకు స్థానిక ఎన్నికల బరిలో నిల్చోవడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తాను గోరటి భారతమ్మ, బుచ్చయ్య దంపతుల 3వ సంతానమని తన తండ్రి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో వంట పని చేస్తూ జీవనం సాగించి, తమను పోషిస్తూ చదివించారని చెప్పారు. 5వ తరగతి నుంచి ఇంటర్ విద్య వరకు నవోదయలో చదివానని తెలిపారు. ఇంటర్ లో ఎంబైపిసీ కోర్సు తీసుకుని కష్టపడి చదివానని, ఇంటర్లో ఉత్తీర్ణత సాధించాక, పై చదువుల కోసం ఎంసెట్ పరీక్షను ఇంజనీరింగ్ విభాగంలో, మెడిసిన్ విభాగంలో రాసానని, ఇంజనీరింగ్ విభాగంలో మంచి మార్కులు సాధించి ఇంజనీరు విద్యను కొనసాగించి, డిగ్రీ పూర్తి చేశానని తెలిపారు. సాఫ్ట్వేర్ ఉద్యోగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకొని దాదాపు 10 రాష్ట్రాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించానని, సౌదీ, దుబాయ్ వంటి ఇతర దేశాల్లో కూడా పని చేసి





మెప్పించానని తెలిపారు. ఇంజనీరింగ్ పూర్తయ్యాక భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బ్రహ్మోస్ క్షిపణి తయారీలో అప్రెంటిస్షిప్ శిక్షణలో ఉన్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో ప్రాథమిక విద్యనభ్యసించే విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరిగేలా, నైపుణ్యాన్ని పెంచుకునే విధంగా కంప్యూటర్ విద్యను ప్రోత్సహిస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న కమ్యూనిటీ భవనాల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేసి కంప్యూటర్లో ప్రావీణ్యమున్న వారిచే విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, విద్యార్థులు, యువతలో ఉన్న టాలెంట్ ను వెలికి తీసే ప్రతి ఒక్క కళ కు రూపుదిద్దెలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అన్ని రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పనిచేస్తానని ఉద్యోగ బాధ్యతగా భావించి గ్రామాభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని చెప్పారు. ప్రజలు తనను ఆశీర్వదించాలని వెంకటేశం మరోమారు ప్రజలను కోరారు.

## ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల..!

### - రంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**నందిగామ, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ రాజ్యం వచ్చాక గ్రామంలో పేదల సొంత ఇంటి కలలు నెరవేరుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవాపేట్ రవీందర్ గౌడ్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలోనూతన గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, గణేష్, రమేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిడికిటి గోపాల్ చౌదరి, మొహమ్మద్ సలీముద్దీన్ ల జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్







**కూకట్ పల్లి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి, కూకట్ పల్లి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు మొహమ్మద్ సలీముద్దీన్ ల జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా జరిగాయి. టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గోపాల్ చౌదరిని, సలీం లను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, ఫణి కుమార్, నలిని కాంత్, కిట్టు, శివ చౌదరి, కామినేని వాసు, హరి ప్రసాద్ నాయుడు, సోను, శ్రావణ్, రాజుముదిరాజ్, కళ్యాణ్, నజీర్, అబ్దుల్లా, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## హస్మత్‌పేట్‌లో నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):**ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లోని హస్మత్‌పేట్ ప్రాంతంలో మల్లన్న ఆలయం ఎదురుగా నిర్మించబడనున్న నూతన భవన నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధి, ప్రజా సౌకర్యాల విస్తరణకు ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల సహకారంతో డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, నాయకులు శ్రీశైలం చారి, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఐ కేర్ ఆప్టికల్ ఐ క్లినిక్ ప్రారంభించిన మాజీ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ మైలారగడ్డ ప్రాంత ప్రజలకు ఆధునిక కంటి సంరక్షణ సేవలు అందించేందుకు నిర్మించిన న్యూ ఐ కేర్ ఆప్టికల్ అండ్ ఐ క్లినిక్‌ను శుక్రవారం రాత్రి స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా మాట్లాడిన పద్మారావు మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్య సంరక్షణలో కంటి వైద్య సేవలు అత్యంత కీలకమైనవి. ఈ తరహా ఆధునిక క్లినిక్ ప్రారంభంచారు. మైలారగడ్డ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందితెలిపారు. ప్రతీ కుటుంబం తమ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలి" అని సూచించారు. క్లినిక్ నిర్వాహ కులు మాట్లాడుతూ ప్రజలకు తక్కువ ఖర్చుతో అత్యుత్తమ కంటి చికిత్సలు, లెన్స్‌ల ు, ఫ్రేమ్‌లు, ఆధునిక పరీక్షా పద్ధతులు అందించనున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార వేత్తలు, యువకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దున్న రాజుల సదర్ అదుర్స్: అనిల్ కుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ మహానగరంలో సదర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర శాసనసభ్యులు, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సదర్ ఒక భావోద్వేగ కార్యక్రమం అని అన్నారు. మన సంస్కృతి,సంప్రదాయాలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమానికి భాగ్యనగర చరిత్రలో ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భాగ్యనగర్ ఉస్తాదులు, ఫైల్మాన్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పర్ బస్తీ డ్రైనేజీ సమస్యపై వెంటనే స్పందించిన కార్పొరేటర్ సామల హేమ



**సికింద్రాబాద్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** ఉప్పరబస్తీలో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేయగా స్థానిక కార్పొరేటర్ సామల హేమ వెంటనే స్పందించి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె సమస్య యొక్క మూల కారణాన్ని తెలుసుకుని, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే కొత్త సివరేజీ లైన్ వేయించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం స్థానికులతో మాట్లాడిన ఆమె, వారి ఇతర సమస్యలను అడిగి తెలుసుకుని, ఎటువంటి ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య, నాయకులు గగన తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పాదయాత్ర మహోత్సవంలో పాల్గొన్న రవి కమార్ యాదవ్

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** బి.హెచ్.ఈ. ఎల్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టిన అయ్యప్పస్వాములుశబరిమల అయ్యప్పస్వామి దర్శనార్థం పాదయాత్ర గా బయలుదేరుతున్న స్వాములను కలుసుకుని ...తగిన జాగ్రత్తలు పాటిస్తూ పాద యాత్ర ముగించుకుని స్వామి వారి దర్శించుకోవాలి....బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. శుక్రవారం బి.హెచ్.ఈ.ఎల్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం ఇరుముడి ధరించి పాదయాత్రగా బయలుదేరుతున్న స్వాములను కలుసుకుని ఆ స్వామి వారి ఆశీస్సులతో పాదయాత్ర దిగ్విజయంగా ముగించుకుని స్వామి వారి దివ్యదర్శనం పొందాలని ఆకాంక్షించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, పాదయాత్రలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ పాదయాత్ర చేయాలని కోరుతూ,పాదయాత్రలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తెలియజేయాలని,ఆ స్వామి వారి ఆశీస్సులతో ఈ పాదయాత్ర కు



బయల్దేరిన గురుస్వాములు నాగరాజు గౌడ్,దేవేందర్ రెడ్డి, నగేష్ గౌడ్, ప్రవీణ్ ,శ్రవణ్ అరుణ్ గౌడ్,తుమ్మల జగన్ రెడ్డి మరియు వందలాది స్వాములు దిగ్విజయంగా పూర్తిచేసుకోవాలని కోరుకున్నానన్నారు.

# తెలంగాణ జాగృతి లోకి కంటకం శ్రీనివాస్

**- కల్వకుంట్ల కవిత సమక్షంలో సభ్యత్వం**

**- ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానన్న కంకటం శ్రీనివాస్**



**సికింద్రాబాద్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జాగృతి కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ సాంస్కృతిక, సామాజిక, యువజన అభివృద్ధికి కవిత నాయకత్వంలో పలు సేవా కార్యక్రమాలు, స్ఫూర్తిదాయక ఆలోచనలు ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో సికింద్రాబాద్ కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంటకం శ్రీనివాస్ గురువారం తెలంగాణ జాగృతిలో చేరారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కల్వకుంట్ల కవిత ఆయనకు జాగృతి కండువా కప్పి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "జాగృతి అనేది తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే వేదిక అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధికి కృషి చేసే విధంగా ఉందని అన్నారు. జాగృతిలో చేరిన శ్రీనివాస్ ప్రజా సేవలో ఉన్న అనుభవం, సామాజిక బాధ్యతా భావం ద్వారా తెలంగాణ జాగృతి లో మరింత సేవలు చేయడానికి ఉంది అని తెలిపారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆలోచనలు స్ఫూర్తిదాయకం తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, ఐక్యత కోసం ఆమె చూపిస్తున్న మార్గంలో నేను కూడా నిబద్ధతతో ముందుకు సాగుతాను అని తెలిపారు. రాష్ట్రంలోని యువత, వ్యాపార వర్గాలు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తాను అన్నారు. జాగృతి ద్వారా తెలంగాణ సమాజానికి మరింత సేవ అందించే దిశగా పని చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర, జిల్లా నాయకులు, వైశ్య సమాజ ప్రముఖులు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య**

**- సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్**

**- వ్యవసాయ మార్కెట్ హమాలి కార్మికులతో సమావేశం**

**-మాల్ మార్కెట్ హమాలీ నూతన కమిటీ ఎన్నిక**

**యాచారం, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** మాల్ వ్యవసాయ మార్కెట్ హమాలి కార్మికులతో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ సమావేశం నిర్వహించారు. బ్రహ్మయ్య, చందు నాయక్ మాట్లాడారు. కార్మికులకు పనిచేసే ప్రదేశంలో కనీస మౌలిక వసతులు కొరవడ్డాయని కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మికులకు శౌచాలయాలు లేవని, కనీసం త్రాగడానికి నీళ్లు పెట్టలేని దయనీయ పరిస్థితుల్లో మార్కెట్ కమిటీ ఉందని వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ద్వారా కార్మికులకు ప్రమాద బీమా రూ. 10 లక్షలు వర్తింపజేయాలని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, యూనిఫాంలు,



బోనస్, ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు. అనంతరం మాల్ వ్యవసాయ మార్కెట్ హమాలి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కాయితీ యాదగిరి రెడ్డి, అధ్యక్షులుగా బట్టు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా రెడ్డ మోని నరసింహ, ఉపాధ్యక్షులుగా రెడ్డి మౌని మహేష్, సుజాత, సహాయ కార్యదర్శులుగా కాగు నరసింహ, అబ్బయ్య, కోశాధికారిగా గునుగంటి చిన్న జంగయ్య, సలహాదారులుగా ఉడుగుల్ల రాములుమొత్తం 41 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలో ఇంటింటి ప్రచారం...

**- ప్రజలతో మమేకమవుతున్న బూత్ ఇంచార్జ్ ఏనుగుల తిరుపతి...**

**బోయిన్ పల్లి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండ డివిజన్ 340వ బూత్ పరిధిలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ నాయకులు విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ అబ్జర్వర్ ఏనుగుల తిరుపతి, బూత్ అధ్యక్షుడు డేవిడ్ వినోద్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రజలతో మమేకమై పార్టీ అభ్యర్థికి మద్దతు కోరారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు రవికుమార్ గౌడ్, సత్యమూర్తి, హర్జిత్ సింగ్, అరుణ్, రాజు తదితరులు పాల్గొని ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



# విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

**- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి శంకర్**
**- చేవెళ్ల మండల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక**
**- ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షునిగా ఇర్ఫాన్ కార్యదర్శిగా మాల చందు**



**చేవెళ్ల అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ భవన్లో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల ముఖ్య కార్యకర్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్ పాల్గొని మాట్లాడుతూ ... ప్రభుత్వం పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలో రాష్ట్ర బంద్ కు పిలుపునిస్తే ప్రభుత్వం వారితో చర్చలు జరిపి 1200 కోట్ల రూపాయలు రెండు దపాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది అన్నారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**చేవెళ్ల మండల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక**

ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షునిగా ఇర్ఫాన్, కార్యదర్శి మాల చందు, ఉపాధ్యక్షుడు మణికంఠ, ఎండి ఇర్ఫాన్ రాము సహాయ కార్యదర్శి కే పవన్ కుమార్ ఎం పవన్ కుమార్, ఎండి ఆల్తాఫ్ బేకరీ నవీన్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు శశి చరణ్ అభిషేకం ధనుష్ విష్ణు కైఫ్ అనిరుద్ విశాల్ విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కూల్చివేతలకు వ్యతిరేకంగా కేటీఆర్ ధర్నాకు బయలుదేరిన బోయిన్ పల్లి నాయకులు, కార్యకర్తలు .

## కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో శక్తివంతమైన ప్రదర్శన...





**బోయిన్ పల్లి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** కుక్కట్ పల్లినియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు హైడ్రా కూల్చివేతలకు వ్యతిరేకంగా నెక్లెస్ రోడ్ వద్ద భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారీ సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రవ ానికి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యం వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రజల ఇళ్లను, జీవనోపాధిని కాపాడేందుకు పార్టీ తీరని పోరాటం చేస్తుందని తెలిపారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి కారణంగా పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ధర్నాకు మద్దతు తెలిపారు.

# తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

## విద్యార్థులకు తుపాకుల పని విధానంపై అవగాహన కల్పించిన పోలీసులు









**మెదక్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజలలో పోలీసు వ్యవస్థపై అవగాహన పెంచడం, విద్యార్థుల్లో సేవాభావం కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా నలంద కాలేజీ, గీత కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో పోలీసు శాఖ వినియోగించే ఆయుధాలు, రక్షణ పరికరాలు, కమ్యూనికేషన్ పద్ధతులు విద్యార్థులకు చూపించి వాటి ఉపయోగం వివరించారు. పోలీసు అధికారులు ఎకె%-%47తో పాటు సర్వీస్ రివాల్వర్, రైఫిల్, తుపాకుల రకాలు, వాటి ఫైరింగ్ రేంజ్, నిర్వహణ విధానం గురించి విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. పోలీసులు సాధించే శిక్షణ, రోజువారీ విధులు, నేరాల నివారణలో సాంకేతికత ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి.శివానందం మాట్లాడుతూ "పోలీసు వ్యవస్థపై విద్యార్థుల్లో సానుకూల దృక్పథం పెంపొందడం అవసరం అని తెలిపారు. పోలీసులు ప్రజల రక్షణలో ఎల్లప్పుడూ ముందుంటారు అని అన్నారు. యువతలో సద్వివమర్శ పెరగడానికి ఇలాంటి కార్యక్రమాలు సహాయపడతాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ యాదగిరి, పోలీస్ సిబ్బంది పాల్గొని విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు కూడా ఆసక్తిగా వివిధ ఆయుధాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమం ముగింపు సమయంలో విద్యార్థులు పోలీసుల సేవా తపనను అభినందించారు

## జిల్లా యువజన, క్రీడల అధికారిగా జి. రమేష్ కు అదనపు బాధ్యతలు



**మెదక్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మెదక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూప్రాన్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి. రమేష్, గురువారం రోజున జిల్లా యువజన మరియు క్రీడల అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా అధికారి డి. రాధాకిషన్, ఏఎంఓ సుదర్శన్ మూర్తి గార్లతో కలిసి రమేష్ కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, "జిల్లాలో యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించి, క్రీడల ద్వారా రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచేలా కృషి చేస్తాన"ని తెలిపారు.

## ఫైరింగ్ రేంజ్ సదుపాయాలు పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

**నార్సింగి, అక్టోబర్ 24: మన కర్తవ్యం ప్రతినిధి:** నార్సింగి పోలీస్ స్టేషన్ తనిఖీ పూర్తి చేసిన అనంతరం, జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గారు నార్సింగి గ్రామ శివారులో ఉన్న ఫైరింగ్ రేంజ్‌ను పరిశీలించారు. ఈ సందర్భం గా ఎస్పీ గారు ఫైరింగ్ రేంజ్‌లోని సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, శిక్షణా ప్రాంతం స్థితి గురించి పూర్తిగా అవగాహన పొందారు. సిబ్బంది శిక్షణా ప్రమాణాలు, ఆయుధ వినియోగ విధానాలు, ఫైరింగ్ సాధన పద్ధతులు గురించి వివరాలు తెలుసుకున్నారు. తదనంతరం ఎస్పీ గారు భద్రతా ప్రమాణాల మెరుగుదల, రేంజ్ అప్‌గ్రేడేషన్ మరియు శిక్షణకు అవసరమైన ఆధునిక సదుపాయాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా శిక్షణ తీసుకుని ప్రొఫెషనల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.

## ముదిరాజ్ భవన నిర్మాణానికి 50 లక్షల నిధులు మంజూరు

**-క్రీడాకారులకు క్రికెట్ కిట్లను అందజేసిన మంత్రి వాకిటి శ్రీహరి**

**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు అక్టోబర్ 24 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణ శివారు బైపాస్ రోడ్ మార్గంలో నూతనంగా నిర్మించనున్న ముదిరాజ్ భవనం నిర్మాణానికి రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ,మత్స్య సంపద, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ స్థానిక ముదిరాజ్ నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేసి సాగు విస్తరణం పెంచుతామని చెప్పారు. అలాగే తాండూరు నియోజకవర్గంలోని ముదిరాజ్ లకు నూతంగా రూ 50 లక్షల నిధులతో ముదిరాజ్ భవన నిర్మాణం చేపడతామని చెప్పారు. యుతకు స్వయం ఉపాధి కోసం అన్ని నియోజకవర్గలలో సెట్విన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. తాండూర్ లో మైదానం (ఔట్ డోర్ స్పోర్ట్స్ స్టేడియం) నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు కేటాయిస్తామన్నారు. యువత చెడు వ్యసనాలు వదిలి, మైదానం బాట పట్టాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బీయంఆర్ మాట్లాడుతూ తాండూర్ లో బీసీలలో సంఖ్యాపరంగా కూడ ముదిరాజ్ లు అధికంగా ఉన్నారన్నారు. 2023 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ముదిరాజ్ ల పాత్ర కీలకమని గుర్తు చేశారు. 2023 నవంబర్ 24న వందలాది మంది ముదిరాజ్ బిడ్డలందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కదంతొక్కి తన గెలుపు కోసం అండగా నిలబడ్డారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ముదిరాజ్ భవన్ నిర్మాణంకోసం రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామన్నారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలు, అదేవిదంగా బీసీలలో అధికంగ ఉన్న ముదిరాజ్ లు విద్య, ఉద్యోగాలు, రాజ్యాధికారం కోసం బీసీ, ముదిరాజ్ సంఘాలు అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందన్నారు. అనంతరం అంతారం గ్రామ శివారులోని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యుడు రమేష్ మహారాష్, రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ సుజాత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, ఉత్తమ్ చంద్,దార సింగ్,హన్మంత్, లొంక నర్సిములు, తాండూర్ నియోజకవర్గానికి చెందిన ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పండుగ రద్దీకి ప్రత్యేక ఏర్పాట్లు దక్షిణ మధ్య రైల్వే





**సికింద్రాబాద్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మీడియా సమావేశంలో రైల్వే అధికారులు మాట్లాడుతూ దసరా, దీపావళి, ఛట్ పూజ పండుగ సీజన్‌లలో పెరిగే ప్రయాణీకుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించేందుకు దక్షిణ మధ్య రైల్వే విస్తృత ఏర్పాట్లు చేసింది తెలిపారు. ఈ మేర కు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ మీడియా ప్రతినిధులకు వివరించారు.డాక్టర్ గోపాలకృష్ణన్ మాట్లాడుతూ, సికింద్రాబాద్ డివిజన్ ప్రత్యేక గ్రేడెడ్ క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్ రూపొందించిందని తెలిపారు. పండుగ సీజన్‌లో రోజువారీ ప్రయాణీకుల సంఖ్య 1.34 లక్షల నుండి 1.84 లక్షలకు పెరుగుతుం దని ఆయన వివరించారు. స్టేషన్‌లో గేట్ 2, 4 వద్ద కొత్త హోల్డింగ్ ప్రాంతాలు, కాజీపేట వైపు కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, వెస్ట్ మెట్రో వైపు ఎగ్జిట్ గేట్ 5%ూ% వంటి సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. రద్దీని తగ్గించడానికి లింగంపల్లి, హైటెక్ సిటీ, చర్లపల్లి స్టేషన్లలో 24 రైళ్లకు అదనపు స్టాప్‌లు కల్పించారని చెప్పారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో 92 సీసీటీవీ కెమెరాలు, 17 టికెట్ కౌంటర్లు, 20 ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్లు, స్టేషన్, డివిజనల్ కార్యాలయంలో వార్ రూమ్‌లు ఏర్పాటు చేశారని వివరించారు. రద్దీ నియంత్రణలో భాగంగా గేట్ల వద్ద నియంత్రిత ప్రవేశం, ఎఫ్.ఓ.బి.పై పర్యవేక్షణ, క్యూ నిర్వహణ, ఆర్.పీ.ఎఫ్ మరియు టికెట్ తనిఖీ సిబ్బందిని మోహరించారని తెలిపారు. 24 గంటలూ వార్ రూమ్‌ల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రయాణీకులు యూ.టి.ఎస్ మొబైల్ యాప్, రైల్ వన్ యాప్ వాడాలని ప్రోత్సహి స్తున్నామని చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే ప్రధాన ప్రజా సంబంధాల అధికారి ఎ. శ్రీధర్ మాట్లాడుతూ, పండుగ సీజన్ రద్దీతో పాటు స్టేషన్ పునరాభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకుని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రయాణీకులు సురక్షితంగా, ఇబ్బందులు లేకుండా ప్రయాణించేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఆపరేషన్స్ ఎ. సంజీవరావు, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ షిఫాలి, ఇతర అధికారులు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తనిఖీల్లో పట్టుబడిన నలుగురు.. ఒకరిపై కేసు నమోదు

**యాచారం, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** గుర్తుతెలియని ఓ నలుగురు వ్యక్తులు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్, హోంగార్డుకు చిక్కి తప్పించుకోగా వారిలో ఒకరిని గుర్తించి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై మధు తెలిపిన వివరాలిలా.. శుక్రవారం సాయంత్రం హెచ్పి పెట్రోల్ పంప్ వద్ద కానిస్టేబుల్ శ్రీశైలం, హోమ్ గార్డ్ పోచయ్య వాహనాల తనికీ నిర్వహిస్తున్నారు. ఇంతలో నెంబర్ ప్లేట్ లేని ఓ కారు కంటపడగా అనుమానాస్పదంగా నిలిపి తనిఖీ చేశారు. అనంతరం కారులో ఉన్న వారి వివరాలు సేకరించగా వారి నుంచి ఏ సమాధానం రాకపోవడంతో కానిస్టేబుల్ శ్రీశైలం కారును పీఎస్ కు తరలించారు. నిర్లక్ష్యంగా కారు నడుపుతూ కారులోని వ్యక్తులు కానిస్టేబుల్ శ్రీశైలంతో దురుసుగా ప్రవర్తించి మార్గమధ్యలోనే శ్రీశైలంను కారులో నుంచి బయటకు గెంటేసి అక్కడి నుంచి పరారయ్యారు. వారిలో ఒకరు కొర్ర రాజుగా గుర్తించబడ్డాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# 13వ రోజుకు చేరుకున్న అయ్యప్ప స్వాములు పాదయాత్ర



**చేవెళ్ల అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):**శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట గ్రామం ఆంజనేయస్వామి దేవాలయం నుంచి శబరిమలై అయ్యప్ప ఆలయానికి ప్రారంభించిన మహా పాదయాత్ర 13వ రోజు కడప జిల్లా కొత్తపేట గ్రామానికి చేరుకున్నారు. అయ్యప్ప స్వాములకు పలుగుట్ట గ్రామానికి చెందిన వెంకటయ్య స్వామి అయ్యప్ప పాదయాత్ర చేస్తున్న స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. పవిత్ర కార్తీకమాసంలో అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతంగా భావించాలని గురుస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలుగుట్ట గ్రామానికి చెందిన స్వాములు కందవాడ స్వాములు నారాయణదాసు కూడా స్వాములు నస్కల్ స్వాములు ఊరెళ్ళ స్వాములు ఫామిలీల స్వాములు చేవెళ్ల గ్రామానికి చెందిన స్వాములు తదితర స్వాములు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ వెంకట్ రెడ్డి మృతి బాధాకరం

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):**చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండలం వట్టి మినపల్లి గ్రామానికి చెందిన మోముల వెంకట్ రెడ్డి మృతి బాధాకరమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య దిగ్భ్రంతి వ్యక్తం చేశారు. వెంకట్ రెడ్డి ఆర్మీలో గత 8 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్య సమస్యలతో ఢిల్లీలో శు క్రవారం మృతి చెందారు. వెంకట్ రెడ్డి మృతి వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే జవాను మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి ఫోను ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చి అన్ని విధాల అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వెంకట్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నారని తెలిపారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వడ్ల వెంకటేశం చారి.



**ధారూర్ అక్టోబర్ 24( ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని మోమిన్ కలాన్ గ్రామ బిజెపి పార్టీ నాయకులు వడ్ల వెంకటేశం చారి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఆయన వెంబడి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనకు సమర శంఖానాదం

### -"బీసీ ల మహాధర్నా సక్సెస్

### - బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు టి చిరంజీవులు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ప్రముఖ బిసి ఉద్యమ నేతలు శుక్రవారంనాడు ప్రకటించారు . బీసీల42శాతం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని వారు అన్నారు .శుక్రవారం నాడు 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా లో జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య మాజీ ఐఎఎస్ అధికారి టి చిరంజీవులు ,బీసిపిఎఫ్ అధ్యక్షులు బాలగోని బాలరాజు గౌడ్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విషారదన్ మహారాజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ మహా ధర్నా నిర్వహించారు సభకు మాజీ ఐఎఎస్ చిరంజీవులు అధ్యక్షత వహించగా తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎంపీలు వి హనుమంతరావు బుర్ర నర్సయ్య,మధుయాష్కి గౌడ్, మాజీమంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ఈరపత్రి అనిల్ ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ,బిపి మండల్ మనవడు సూరజ్ మండల్ మరో జాతీయ నేత హరిచంద్ర మండల్ మాజీ ఐపీఎస్ అధికారి పూర్ణచంద్రావు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ రాజకీయాలలో బడుగులు ప్రవేశించకుండా ప్రజలకు రాజకీయాలను అత్యంత ఖరీదైన ప్రక్రియలుగా మార్చేసారని ఆవేదన వ్యక్తం చేశారు అగ్రకులాలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని సంపాదన కేంద్రకృతం చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలకు రిజర్వేషన్లు కల్పించడంలో చిత్తశు ద్ధితోటి వ్యవహరించడం లేదని జస్టిస్ ఈశ్వరయ్య ఆరోపించారు మాజీ ఎంపీ వి హనుమంతరావు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు సాధించేందుకు రాహుల్ గాంధీ చొరవ తీసుకోవాలని బడ్జెట్లో బీసీల వాటా ఇచ్చే ందుకు ముఖ్యమంత్రిని కోరుతాన వీహెచ్ హామీ ఇచ్చారు మాజీ ఎంపీ బుర్ర నరసయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము కామారెడ్డి డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు .సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు శత్రువులు ఎవరో స్పష్టంగా తెలుసుకొని శత్రువులపై యుద్ధం చేయాలని, బీసీలు చేసే ప్రతి పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణంగా అండగా నిలుస్తుందని అని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధించాలని ఆయన సూచించారు .మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరపత్రి అనిల్ మాట్లాడుతూ వ్యతిరేకంగా కోర్ట్ లు బీసీలకు తీర్పులు వ్యతిరేకంగా ఇవ్వడం బాధాకరమని అన్నారు.మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పార్టీ 9వ షెడ్యూల్ విషయంలో మొదటి నుంచి కట్టుబడి ఉందని ప్రకటించారు. జాతీయ బిసి నేత హరిచంద్ర మండల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులు బీసీలకు దక్కడం లేదని దానికి అగ్రకులాల పాలననే ముఖ్య కారణం అని అన్నారు. పోరాటాలు చేసి బీసీలు తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు .సూరజ్ మండల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని సూచించారు .ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం మాట్లాడుతూ తెలంగాణలో పోరాటాలు సర్వ సాధారణమని బీసీలు పోరాటాలు చేసి బీసీ సమాజాన్ని మేలుకొలిపి రిజర్వేషన్లు సాధించాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ బీసీల పోరాటానికి పూర్తిగా మద్దతు ఇస్తుందని ప్రకటించారు సిపిఐ పార్టీ ప్రత్యక్షంగా పాల్గొంటుందని చెప్పారు డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంటులో బీసీల కోసం కొట్లాడం లేదని విమర్శించారు జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు తమిళనాడులో పెరియార్ ఆదర్శంగా తెలంగాణలో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీలు సమన్వయంతో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ మధుయాష్కీ కి మాట్లాడుతూ ఒక నెత్తురు చుక్క రాలకుండా బీసీ రిజర్వేషన్లు సాధించుకుందామని పిలుపునిచ్చారు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహరాజ్ మహారాజ్ రాష్ట్రంలో రెండు కోట్ల మంది బీసీల ఆకాంక్షలు బీసీ రిజర్వేషన్లు నెరవేర్చేందుకు వ్యూహంతో కూడిన రాష్ట్ర వ్యాప్త పోరాటాలు చేస్తామని, విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో నల్వరెడ్డి శాతం రిజర్వేషన్లు సాధిస్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రెండ్ నేతలు ఐలి వెంకన్న గౌడ్ దుర్గయ్య గౌడ్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు చామకూర రాజు కె.వి గౌడ్ చెన్నా శ్రీకాంత్, వేణు, కొండల గౌడ్, మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు కార్యవర్గ సభ్యులు మంగలి పల్లి శంకర్ లతోపాటు పలువురు ఏఐఓబిసి స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ బీసీ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పున్నం దేవరాజ్ గౌడ్ బీసీ సంఘాల నేతలు బొమ్మ రఘురామ్ నేత రాపోలు జ్ఞానేశ్వర్ ఎర్ర మాద వెంకన్న లింగేష్ యాదవ్ పెద్ది జగదీష్ సంచార జాతుల సంఘం అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# రావిరాల పెద్ద చెరువులో ఉన్న గుర్రపు డెక్కడ తొలగించాలి

**గుర్రపు డెక్కన్ తొలగించే మిషన్లు పంపించాలని హెచ్ఎండి అధికారులను కోరిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కె ఎల్ ఆర్ ను కలిసి సమస్యను వివరించినమత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు**



**మహేశ్వరం, అక్టోబర్ 24, ,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామం పెద్ద చెరువు లో విపరీతంగా గుర్రపు డెక్క పెరుగుతుండడంతో మత్స్య కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కారం చేయాలని మున్సిపల్ కమిషనర్ మీద అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు కలిసి వివరించారు. సానుకూలంగా స్పందించిన కె ఎల్ ఆర్ వెంటనే హెచ్ఎండిఏ అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే గుర్రపు డెక్కను తొలగించే మిషన్లను రావిరాల గ్రామానికి తరలించి రావిరాల పెద్ద చెరువులో ఉన్న గుర్రపు డెక్క ను పూర్తిగా తొలగించాలని అధికారులను కె ఎల్ ఆర్ ఆదేశించారు. మున్సిపల్ అధికారులను హెచ్ఎండిఏ అధికారులకు ఆదేశాలు జారీచేసి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండురంగారెడ్డి, బాలరాజు, రాజు, శ్రీనివాస్, వెంకటేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి,

**- కోట్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవంలో మంత్రి వాకిటి శ్రీహరి,**



**ధారూర్/కోట్ పల్లి అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)**మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం పలు మార్పులు తీసుకువస్తుందని రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య,క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.శుక్రవారం నాడు కోట్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాండూరు శాసన సభ్యులు బి.మనోహర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా కోట్ పల్లి చెరువులో మూడు రకాలతో కూడిన 10 లక్షల పై చీలుకు చేప పిల్లలను వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... ముదిరాజు కుటుంబాలు కులవృత్తి ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటారన్నారని మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున రిజర్వాయర్లు, ప్రాజెక్టులు,చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని అన్నారు.గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని అన్నారు.జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నాం ు.రాష్ట్రంలోని 5 లక్షల మత్స్య కారుల కుటుంబాలకు జీవనోపాధి ఉండాలని ప్రభుత్వం 123 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మత్స్యకారులు ఏదైనా ప్రమాదాలకు గురి ఐనట్లయితే కోటి 40 లక్షల ఉచిత బీమాకు గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.మత్స్యకారుల సంఘాల్లో సభ్యత్వ సమస్య ప్రధానంగా ఉందని ఇట్టి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం పని చేస్తుందని తాండూరు నియోజకవర్గంలో శాసన సభ్యుల సహకారంతో పలు నిర్మాణ పనులు చేపట్టడం సంతోషదాయకమని ఇందుకు ఎమ్మెల్యే కు మంత్రి అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.తాండూరు శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 120 కోట్ల నిధులను వెచ్చించి ముదిరాజుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాల్లో లబ్ది పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కోట్ పల్లి ప్రాజెక్టులో ఎన్నడూ లేని విధంగా పది లక్షలకు పైగా చేప పిల్లలను వదలడంతో మత్స్యకారులకు ఆదయపరంగా లబ్ధి చేకూర్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స శాఖ కార్పోషన్ చైర్మన్ మట్టి సాయి కుమార్, మురిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్పోర్ట్స్ చైర్మన్ శివా రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్,మత్స్య శాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్,ఏడి వెంకన్న,ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం,బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీవో డానియల్, ముదిరాజ్ సంఘం జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకుల్ గడ్డ లో నూతనంగా నిర్మించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల భద్రత, చట్ట పరిరక్షణ అని తెలిపారు. నూతన ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభంతో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందుతాయని తెలిపారు. కల్తీ మద్యం విక్రయం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గందోత్సవ పోస్టర్ ను విడుదల చేసిన మైనారిటీ నాయకులు

**కొడంగల్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ పట్టణంలోని జామే మస్జిద్లో మహబూబ్ సుభాని దర్గా గందోత్సవం పోస్టర్ను విడుదల చేసినట్లు మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ తెలిపారు. ఈనెల 31న దర్గా గంధోత్సవం సందర్భంగా జామే మస్జీద్ నుంచి పోలీస్ స్టేషన్ సమీపంలో గల మహిబూబ్ సుభాని దర్గా వరకు ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా నవంబర్ 1న జామే మస్జీద్ లో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, మత పెద్దలు అబ్దుల్ మన్నాన్ రహేబార్, అబ్దుల్ రషీద్, అబ్దుల్ కరీం, షేక్ ఆదిల్, సర్తాజ్ హుసేన్, సాబెర్ ఖాన్, అమీర్ హుసేన్, మొహమ్మద్ అజహర్, షేక్ శంశిర్, ఫెరోజ్ ఖాన్, మక్సూద్ బిన్ అలీ, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి, మొహమ్మద్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చుతో పొలాలకు దారిని మరమ్మత్తు చేయించిన నాగవర్ధన్

**పరిగి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)** :రైతులు పంట పొలాలకు వెళ్లడానికి దారి గత వర్షాలకు పాడవడంతో యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ తన స్వంత డబ్బుల తోపాటు తాను కూడ శ్రమ దానం చేసి మరమ్మత్తు చేయించారు. వర్షాకాలంలో అతి భారీ వర్షాలు పడడంతో భారీ ఎత్తున వరదలు వచ్చి శకరకంత వాగు శివారు ప్రాంతం లో ఉన్న మట్టి రోడ్డు కొట్టుకపోయింది. ఇరువైపులా నడవాలన్నా పండించిన పంటను వాహనాలలో తీసుకురావాలన్న రాకపోకలకు పూర్తిగా ఆగిపోవడంతో ఎన్నో రోజుల నుండి రైతులు ఇబ్బంది పడటంతో నాగవర్ధన్ తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి జెసిబి సహాయంతో రోడ్డు బాగు చేసి సమస్యను పరిష్కరించారుఅతి త్వరలో గ్రామం లో ఉన్న అన్ని మట్టి రోడ్లు రైతుల పంట పొలాలకు వెళ్ళే రోడ్డు మార్గాలు పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషితో సమస్యలు లేని గ్రామంగా తీర్చి దిదడమే నా లక్ష్యం అని యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ అన్నారు.



# విద్యాసంస్థల తరలింపు పై కాంగ్రెస్ పార్టీ స్పష్టతనివ్వాలి

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి కి కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో మెమోరండం విద్యాసంస్థల తరలింపును వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తాం కేడిపి జేఏసీ**



**కొడంగల్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :**
మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు తరలించవద్దని కెడిపి జేఏసీ కన్వీనర్ కోట్రికే లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు లు అన్నారు, శుక్రవారం కోడంగల్ లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి హాజరు కావడంతో కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో మెమోరండం అందించారు, అనంతరం శంకుస్థాపన చేసి బయటకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి ని కేడిపి జేఏసీ నాయకులు మీ వైఖరిని స్పష్టం చేయాలని కోరగా ఎటువంటి సమాధానం ఇవ్వకుండా బయలుదేరారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలుగచేసుకొవడంతో మాట మాట పెరిగి కొంత గందరగోళ వాతావరణం నెలకొంది, పోలీసులు కలగజేసుకోవడంతో గందరగోళం సద్దుమణిగింది,కేడీపీ జేఏసీ సభ్యులు మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు పై కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరి స్పష్టం చేయాలని నినాదాలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడంగల్ లో నిర్మించనున్న మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపును ఆపాలన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఎందుకు తరలిస్తున్నారు ప్రభుత్వం స్పష్టత నివ్వాలన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపుతో ఈ ప్రాంతం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాడనే ఆలోచనతో కోడంగల్ ప్రాంత ప్రజలు ఉన్నారన్నారు, కోడంగల్ ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పాటుచేసి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలన్నారు, విద్య, వైద్యానికి ఈ ప్రాంతం నోచుకోలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతం విద్య, వైద్యనికి ఇతర ప్రాంతాలకు వెళ్ళరని భావించిన ప్రజలకు నిరాశ ఎదురయిందన్నారు, ఈ ప్రాంతం నుండి మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు తరలిస్తే చూస్తూ ఊరుకోమని పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు పై స్పష్టమైన వైఖరి చెప్పాలన్నారు, ఈ కార్యక్రమంలో కేడిపి జేఏసీ నాయకులు భీమరాజు. సూర్య నాయక్. మాసాని వెంకటయ్య. పవన్ లాహోటి. శాంత కుమార్. నర్మద కిష్టప్ప. ఉడిమేశ్వరం మధు. నవాజ్. పకీరప్ప. తుకారం. చిన్నయ్య. వికార్. తిరుమలేష్. భగవంత్ తదితరులు పాల్గొన్నారు.